కథ

# తప్పెవరిది?



డా॥ మంతెన సూర్యనారాయణరాజు

"కమలా! ఓ కమలా! త్వరగా రావే!" అంటూ పిలిచాడు పాపారావు.

"ఏమంత తొందర? వస్తున్నా! ఓ క్షణం ఆగలేరేవిటి? తలంటు ఇప్పుడే మొదలెట్టా. ప్రతి చిన్న విషయానికీ మీరింత తొందరపడితే చాలా కష్టం" అంటూ విసుక్కుంది. తొందరగా తలంటు ముగించేసుకుని, తల టవల్‌తో తుడుచుకుంటూ భర్త దగ్గర కొచ్చింది.

పాపారావు భార్యను తదేకంగా చూస్తూ ఉండిపోయాడు.

ఉండబట్టలేక కమల, భర్తతో, "నన్ను చూడ్డానికా త్వరగా రమ్మంట?" అంది.

"కాదు. మన చంటాడు పక్కింటివాళ్ల పిల్ల జడగంటలు లాక్కొచ్చాడు" అన్నాడు.

కమల, వాడి దగ్గర అవి లాగిపుచ్చుకుని, "వీడికిప్పట్నుంచే ఇవేం పాడు బుద్ధులు?" అంటూ వాటిని తీసుకెళ్లి, "కోమలీ! వంటింట్లో ఉన్నావా?" అని పిలిచింది. లోనికెళ్లి వాటిని ఆమెకిస్తూ, "మా వాడు చేసిన ఘనకార్యంట. మా ఆయనగారు లాగి పుచ్చుకొమ్మని ఇచ్చి రమ్మంటే వచ్చా" అంది.

కోమలి, "కమలా, ఏం కూర వండుతున్నావు?" అంది.

"ఏముంటాయి. దొండా, బెండా, అరటి తప్పితే వంకాయలున్నాయి, వండటానికి. వీటి బాధ నిత్యం పడలేక ఇవ్వాళ చింతచిగురు పప్పు, చల్లపులుసు చేస్తున్నాను" అంది.

"మా ఇంట్లో శనివారం వస్తే నాకు తగని భయమనుకో! ఈయన గారు ఎనిమిది గంటల వరకూ లేవనే లేవరు. లేవగానే కాలకృత్యాలు తీర్చుకోవడం తరువాయి, తలంటుపోసుకుని వేగంగా స్కూటరెక్కి ఆదరాబాదరా బైటికెళ్లిపోతారు. అంతా వేగం అనుకో."

"నీకేవిటి కోమలీ, అన్ని విధాలా అదృష్టవంతురాలివి. ఎంతైనా పెట్టిపుట్టినదానివి. రెండు చేతులా సంపాదించే భర్త, చీరెలు, నగలు తెచ్చి నీ సుఖం చూసే సరదా మనిషి. మా వారున్నారు. అన్నీ బడ్జెట్ అంటారు. ఒక్క పైసా నెలలో ఎస్టిమేషన్ కన్నా ఎక్కువ కాకూడదు. వారానికి ఒక్క సినిమా, అంతే" అంది కమల.

"నాదీ ఒక సుఖమేనా? మా ఆయన మెడికల్ రిప్రజెంటేటివ్. దేశం మీదే తిరుగుతూ, నెలకు పదిహేను రోజులు ఇంటి దగ్గరే ఉండరు. పిల్లని, కట్టుకున్న పెళ్లాం అని, ఇంట్లో ఉన్న మిగిలిన రోజుల్లో మాత్రం కష్టం సుఖం పట్టించుకుంటారు" అంది.

ఈ లోగా పడక గదిలోంచి, "కోమలీ!" అనే పిలుపు వినబడింది.

కమల "నే వస్తా, పనుంది" అని అక్కణ్నుంచి వెళ్లిపోయింది.

శరత్కాలరాత్రిలో చంద్రుడు ఆకాశంలో ఎంతో అందంగా కనిపిస్తున్నాడు. కోమలి ఎనిమిదేళ్ల కూతుర్ని నిద్రపుచ్చి, తొమ్మిదైనా మగడు ఇంటికి రాకపోవడంతో, ఆరుబయట కుర్చీలో ఆలోచిస్తూ కూర్చుండిపోయింది. పాపారావు వాళ్ల కుటుంబం అంతా సుఖనిద్రలో ఉన్నట్లున్నారు. ఎక్కడా చడీచప్పుడూ లేదు. పాపారావు ఎల్.డి.సి.గా ఉద్యోగం చేస్తున్నాడు. ఆఫీసు నుండి వస్తూనే ప్రతి రోజూ భార్యకు పువ్వులు పట్టుకొస్తాడు. తన భర్త తొమ్మిది తర్వాత ఇంటికి రావల్సిందే తప్ప, ముందుగా మాత్రం రాడు. అలా వచ్చాడంటే ఆ రోజే గాలివానో, భూకంపమో వస్తుంది. తన భర్త చూడ్డానికి మేడిపండు లాగుంటాడు. రఘు భర్తగా తన కుటుంబావసరాలు తీరుస్తాడు. కాని మనిషికి కావల్సింది కుటుంబం గడవడమొక్కటే కాదు గదా! ఉప్పూ, కారం తింటున్న ఈ శరీరానికి ఎన్నో వాంఛలుంటాయి... అనుకుంటూ ఉండగానే, వీధిలో స్కూటర్ ఆగింది.

రఘు లోపలికి స్కూటర్ తెచ్చి షెడ్‌లో పెట్టి తాళం వేసి, చైన్ తిప్పుకుంటూ లోనికొచ్చాడు.

కోమలి ముందు గదిలో లైటు వేసింది. రోజూ పాడే పాటే "సారీ, కోమలీ!! ఇవ్వాళ పెందరాళే వచ్చి నిన్ను సినిమాకు తీసుకెళదాం అనుకున్నాను" అన్నాడు.

కోమలి నిర్లిప్తంగా ఊరుకుండిపోయింది. మళ్లీ భర్త ఏమనుకుంటాడోనని, జీవం లేని నవ్వు నవ్వి ఊరుకుంది.

రఘు ఆ నవ్వులో గల ఆంతర్యాన్ని గ్రహించగలిగాడు. తన బలహీనత తనకు తెలుసు. బాత్రూమ్‌లోకెళ్లి కాళ్లుకడుక్కుని డ్రెస్ చేంజ్ చేసుకుని, డైనింగ్ టేబుల్ ముందు కుర్చీలో చతికిలబడ్డాడు. భార్య వడ్డించిన కూరలు చూసి చికాకనిపించింది. ముఖం చిట్లించుకున్నాడు.

ఆవకాయ కలిపి రెండు ముద్దలు తిని, "ఆ గిన్నెలోదేవిటి!"

అంటూ అడిగాడు.

"మీ కిష్టమని చల్లపులుసు పక్కింటి కమల ఇచ్చింది."

"ఇవి?" అన్నాడు ముఖం అదోలా పెడుతూ...

"వడియాలు, బంగాళాదుంప కుర్మా" అంది.

కుర్మా కలిపి రెండు ముద్దలు తిన్నాడు ఎక్కిళ్లొచ్చాయి. మంచి నీళ్లు తాగాడు.

కోమలి తనూ ప్లేట్లో అన్నం పెట్టుకుంటూ, భర్తతో, "ఆ మసాలా కూరలతో తినే బదులు, గుటకంలా ఉంది, చల్ల పులుసు పోసుకో కూడదూ?" అంటూ సణిగింది.

తలెత్తకుండా "అమ్మో! ఇది పోసుకుంటే ఎక్కిన నిషా దిగిపో తుంది" అన్నాడు.

విషయం పసిగట్టేసింది కోమలి, మగడు తాగొచ్చాడని. "ఇవాళా తాగొచ్చారన్నమాట!" అని ఉండబట్టలేక పైకే అనేసింది.

భార్య ముఖంలో కమ్ముకొస్తున్న కోపాన్ని చూడటానికి రఘుకి భయమనిపించింది.

"అబ్బే! కోమలీ! అసలు తాగకూడదనే అనుకున్నాను. కాని మా ఫ్రెండొకడికి ప్రమోషనొచ్చి పార్టీ ఇచ్చాడు. దాంతో తాగాల్సొచ్చింది. సారీ డార్లింగ్! తప్పైపోయింది" అన్నాడు.

భోజనం పూర్తి చేసి టవల్‌తో తడి చేతులు తుడుచుకుంటూ లేచాడు.

కోమలి నాలుగు మెతుకులు గతికి చెయ్యి కడిగేసుకుని కిటికీలోంచి కనిపిస్తున్న చంద్ర బింబాన్నే చూస్తూ, కొంత సేపు గడిపింది. భర్తను ఆదరించాలి, లాలించాలి, బుజ్జగించాలి, ప్రేమించాలి, అనే తపన తనలో చచ్చిపోయింది.

రఘు మెల్లగా వెళ్లి ఆమె కళ్లు మూశాడు. తన రెండు చేతులతో అతని చేతులు తొలగిస్తూ, చీదరించుకున్నట్లు భర్త వైపు చూసింది. ఆమెను తన గుండె మీదకి లాక్కోబోయాడు. తాగిన వాసన తగిలి గింజుకుని, మగణ్ని దూరంగా గెంటేసింది.
ఆమె మూడ్ బాగలేదని గ్రహించి రఘు, "కోమలీ! నీకు రేపాక మంచి నైలెక్స్ చీర కొని తెస్తాను"అని చెప్పి గదిలోకి వెళ్లిపోయాడు.
ఆమె కూడా లోనికెళ్లిపోయింది. డబుల్ కాట్ మీద పడుకుని బుడిబుడి దీర్ఘాలు తీయలేదు కాని. కన్నీరు పెట్టుకుంది. కాలుస్తున్న సిగరెట్ యాష్ ట్రేలో కుక్కేస్తూ రఘు, భార్యతో "సారీ డియర్! నీ సుఖం గురించి చూడటం లేదని కదా నీ బాధ!" అన్నాడు.

రఘు మెల్లగా వెళ్లి ఆమె కళ్లు మూశాడు.

తన రెండు చేతులతో అతని చేతులు తొలగిస్తూ, చీదరించుకున్నట్లు భర్త వైపు చూసింది.

ఆమెను తన గుండె మీదకి లాక్కోబోయాడు.

తాగిన వాసన తగిలి గింజుకుని, మగణ్ని దూరంగా గెంటేసింది.

ఆమె మూడ్ బాగలేదని గ్రహించి రఘు, "కోమలీ! నీకు రేపాక మంచి నైలెక్స్ చీర కొని తెస్తాను"అని చెప్పి గదిలోకి వెళ్లిపోయాడు.

ఆమె కూడా లోనికెళ్లిపోయింది. డబుల్ కాట్ మీద పడుకుని బుడిబుడి దీర్ఘాలు తీయలేదు కాని. కన్నీరు పెట్టుకుంది.

కాలుస్తున్న సిగరెట్ యాష్ ట్రేలో కుక్కేస్తూ రఘు, భార్యతో "సారీ డియర్! నీ సుఖం గురించి చూడటం లేదని కదా నీ బాధ!" అన్నాడు.

"ఈ మాట ఇవ్వాళ కొత్తేమీ కాదు. అయినా శనివారం పూట తాగొద్దని మీతో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నాను!" అంది ముక్కు చీదేస్తూ.

"అదా నీ కోపం? ఇటుపై శనివారం తాగనులే!"

"అది కాదు నా కోపం! మీ కోసం, మీతో ఆనందం... పంచుకో..." మాట పూర్తి చెయ్యకుండానే తల పక్కకు తిప్పుకుంది.

"ఏవిటో ఇవ్వాళ ఏదేదో మాట్లేస్తున్నావు. మనస్సు బాగోలేదా? రెండో ఆట సినిమా కెళ్దామా?" అన్నాడు.

బుసలుకొడ్తూ "ఆc... ఇంకా అర్ధరాత్రీ, అపరాత్రీ తిరగడం మీక లవాటు గాని, నేను రాను!" అంది.

అలా మాట్లాడుతూనే అతగాడు నిద్రలోకి జారిపోయాడు.

గత్యంతరం లేక లైటు తీసి కళ్లు మూసుకుంది. నిద్ర పట్టడం లేదు. పెళ్లినాటి అందం అంతా హరించుకుపోయింది. రఘులో తాగుడుతో పొట్ట బాగా పెరిగింది. మనిషి వయస్సు మించినవాడిలా తయారయ్యాడు. కళ్ల కింద నల్లని చారలు ఏర్పడ్డాయి. పొద్దున్నే లేవగానే శాంపిల్సూ, వాటితో తంటాలుపడ్తూ ఉంటాడు. తన జీవితానికి భర్తతో కష్టం, సుఖం మాట్లాడుకునేదెప్పుడు? ఇలా ఆలోచిస్తూ మరో అరగంట గడిపింది. ఈ లోగా దోమలు కుట్టడం వలన కూతురు లేచి, ఏడుస్తూ కూర్చుంది. కోమలి లేచి వెళ్లి ఫ్యాన్ స్పీడ్ పెట్టి పిల్లని జోకొట్టి నిద్రపుచ్చుతూ, తానూ నిద్రపోయింది. తెల్లవారి పాలవాడు వచ్చి తలుపు దబదబా బాదేవరకూ లేవలేకపోయింది. లేచాక శరీరమంతా నిస్సత్తువగా అనిపించింది.

000

కమల నీళ్లోసుకుందని తెలిసి, పుట్టింటి వాళ్లు చూసి వెళ్లారు.

ఆమె మళ్లీ తల్లి కాబోతుందనేటప్పటికి, కోమలికి ఎందుకో ఆనందం కలిగింది. భర్త వెళ్లాక పని తీరి పాపారావు కూడా ఆఫీసుకెళ్లడం చూసి ఇంట్లో ఉన్న పాత చింతకాయ పచ్చడి తీసుకెళ్లి కమలకిస్తూ, "ఈ సారి ఆడపిల్ల పుట్టాలి కమలా నీకు!" అంది.

కమల తేలిగ్గా నవ్వేస్తూ "ఎవరైతే ఏవిటిలేద్దూ! ఈ గడ్డు రోజుల్లో మాలాంటివాళ్లకి పిల్లలెందుకనిపిస్తుంది. మధ్యతరగతి బ్రతుకులకు పిల్లలున్నా కష్టాలే తప్ప సుఖాలుండవు. మీలాంటి స్థితిపరులకైతే ఆనందం" అంది.

"కమలా! నువ్వు స్థితీ, గతీ అంటే నీ ఇంటికి రాను నేను. పైగా ఉన్నవాళ్లింట్లో ఆర్థికపరమైన ఇబ్బందులుండకపోవచ్చును గాని, మమతానురాగాలు మాత్రం ఉండవు. నేనెప్పుడూ నీ భర్త, నీ పిల్లల్నీ చూసి ఆనందిస్తుంటాను. పాపారావు గారు చక్కని పొదుపైన మనిషి. మమతానురాగాలు, ఆదరం, ఆప్యాయతల విషయంలో వేరే చెప్పక్కర్లేదు" అంది.

గంటన్నరసేపు అలా ఇద్దరూ కబుర్లతో కాలక్షేపం చేశారు.

కోమలి ఎక్కువగా నవలలూ, పత్రికలూ తెప్పించుకుని చదువుతూ ఉంటుంది. పిల్లని తొమ్మిదింపావుకు రెడీ చేసి, కాన్వెంటుకు పంపేసింది. కాలచక్రంలో మరో ఆరు నెలలు ముందుకు దొర్లాయి.

పాపారావు బావమరిది తన అక్కగార్ని పురిటికి పంపమని అడగటానికి వచ్చాడు.

దానికి పాపారావు, "పంపడానికి అభ్యంతరం లేదనుకో. కాని హోటల్ తిండి నాకు సరిపడదు. తప్పదంటే తీసుకెళ్లు. లేకపోతే మరోసారి డాక్టర్‌కి చూపించి పదిహేను రోజుల్లో పంపేస్తాను" అన్నాడు.

"సర్లెండి బావగారూ! అంత ఇబ్బందైతే పదిహేను రోజులు గడిచాకనే వస్తాను" అని వెళ్లిపోయాడు.

కోమలిని, రానురాను లేనిపోని దిగులు ఆవహించింది. శుక్లపక్షం రోజులు గడిచాయి, కృష్ణపక్షం వచ్చింది. అంటే రఘు మళ్లీ పదిహేను రోజులు క్యాంప్‌కెళ్లిపోతాడు, కనిపించడు. తను అటువంటి స్థితికి మొదట్నుంచీ అలవాటు పడిపోయింది. పాపారావు కమలను

లేడీ డాక్టర్‌కి చూపించి రెండేళ్ల పిల్లాడినీ నాలుగేళ్ల కూతుర్నీ బావమరిదితో పాటు పంపించేశాడు. పంపే ముందు మాత్రం పురుడొచ్చిన మూడో నెల ప్రవేశించగానే మీ అక్కయ్యను పంపించేయాలని కండిషన్ పెట్టాడు. ఆమె పుట్టింటికెళ్లిన దగ్గర్నుంచీ పాపారావు ఇంటికి పది గంటల రాత్రయితే గాని రావడం లేదు. తరచూ సినిమాలకో, షికార్లకో పోవడం. పొద్దు పోతే గాని వచ్చేవాడు కాదు.

భర్త రావడానికి ఇంకా వారం రోజులు పట్టవచ్చు. ప్రతి రోజూ కోమలి ఒంటరిగా, పాపారావు ఇంటికి వచ్చిన అలికిడి అయ్యేవరకూ వరండాలో కూర్చుని, ఏ నవలో చదువుతూ ఉండేది. ఎనిమిదిన్నరవరకూ కూతురు వసంతకు పాఠాలు చెబుతూ కాలక్షేపం చేసేది. తలుపులు గడియ వేసుకొని మగదిక్కు లేకుండా ఉంటే, ఎవడో గొంతు నులిమి ఏమన్నా చేస్తే? అనే భయం ఆమెకుంది. కానీ ఏం చేయగలదు? భర్త చేసే ఉద్యోగం అటువంటిది. పైగా తనకు నిత్యమూ తోడు ఎవరుండగలరు? పెళ్లయిన కొత్తలో పుట్టింటివాళ్లెవరో ఉండేవారు. రానురాను ఈ పరిస్థితికి కోమలి అలవాటు పడిపోయింది.

అడపాదడపా పాపారావుకిచ్చి రమ్మని పండుగ రోజుల్లో, శనివారాల్లో మినపగారెలు, పులిహోర, పాయసం వండినప్పుడు, కూతురికో, పనిమనిషికో ఇచ్చి పంపించేది. పాపారావు అడ్డు చెప్పకుండా తీసుకునేవాడు. అదీ కాకుండా ఆమె తన ఏకాంతాన్ని భరించలేక పోతూందన్న సంగతి గ్రహించాడు. అప్పట్నుంచీ పెందరాళే రావడం మొదలెట్టాడు. హోటల్ భోజనం చేసి, సరాసరి ఇంటికొచ్చేసేవాడు. భార్య పుట్టింటికెళ్లిన రోజులే మగాడికి సమస్యలు లేని రోజులని అనుకునేవాడు. నాలుగు రోజులు పోయాక, భార్య కమల దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. దాని సారాంశం కూడా చిత్రంగానే ఉంది.

"హోటల్ తిండితో మీ ఆరోగ్యం పాడయ్యుంటుంది. అంతగా అది సరిపడకపోతే మొహమాటపడకుండా కోమలి వాళ్ల ఇంట్లో భోజనం చేసేయండి. పక్కపక్క ఇళ్లవాళ్లం. ఒకళ్ల కష్టాలు ఒకళ్లు పంచుకోవడంలో తప్పు లేదు. మీకు వట్టిగా తినడం ఇష్టం లేకపోతే డబ్బాలో బియ్యం, పప్పులూ ఇవ్వండి. బహూశా పుచ్చుకోదనుకోండి. చిన్నబుచ్చుకుంటుందేమో కూడా! పోన్లెండి. ఎలా వీలుంటే అలా చెయ్యండి, మిమ్మల్ని చూడాలని ఉంది. చంటాడు నాన్నా అంటున్నాడు. ఇప్పుడిప్పుడే స్పష్టంగా మాట్లాడుతున్నాడు. ఇట్లు మీ చరణదాసి."

భార్య రాసిన ఉత్తరం చూసి పాపారావులో ఒక రకమైన తృప్తి, ఆనందం కలిగాయి.

000

కోమలి ఆ రోజు అద్దె పుస్తకాల వాడి దగ్గర ఏవో కొత్త పుస్తకాలు తీసుకుంది. అందులో ఒక చవకబారు నవల చదివింది. రాత్రి తొమ్మిదిన్నర వరకూ వరండాలో కూర్చొని ఉంది. కూతురు లోపల సోఫా కమ్ బెడ్ మీద నిద్రపోతోంది.

పాపారావు వచ్చాడు. తను లోపలికి వెళ్లింది. మళ్లీ బైటకొచ్చి, చల్లగాలిలో కూర్చుండిపోయింది. బుర్రంతా వేడెక్కే ఆలోచనలు. తనకు తెలియకుండా కోర్కెల అలలు లేచిపడ్తున్నాయి. హృదయం అల్లకల్లోలంగా ఉంది. పాపారావు అన్నం తినొచ్చాడో లేదో అడగాలనే ఆలోచన రావడం, కాళ్లు అటు నడిపిస్తే లేచి వెళ్లింది. తలుపులు గడియ వేసుకోని కారణంగా ముందుకు నెట్టి లోనికి రెండడుగులు వేసింది.

ఆమె రాకను అతను గమనించలేదు. ఒంటి మీద చొక్కా లేదు, లుంగీ ఒక్కటే ఉంది. ఫ్యాన్ గాలికి ముంగురులు కదులుతున్నాయి. కుర్చీలో వెల్లకిలా పడుకున్నాడు. విశాలమైన వక్షం, శ్వాస పీలుస్తూ విడుస్తూంటే ఎగిరెగిరిపడుతోంది. తీర్చిదిద్దిన అందం. కోటేరులాంటి ముక్కు, చిన్న చూడముచ్చటైన నోరు.

నేల చూపులు చూస్తూ చిన్నగా దగ్గింది.

లేచి, "మీరా? ఏవిటిలా వచ్చారు?" అన్నాడు కంగారుపడుతూ.

"ఏమీ లేదు. భోజనం చేశారో లేదో, అడిగిపోదామని వచ్చాను. హోటల్ భోజనం సరిపడుతోందా? మీకభ్యంతరం లేకపోతే మా ఇంట్లో భోజనం చేసేయండి. కమల మిమ్మల్ని ఓ కంట చూడమని మరీ మరీ చెప్పివెళ్లింది" అంది.

ఈ ఆడవాళ్లను ఏ మగాళ్లైనా పలకరించేవరకూనే బిగువు నటిస్తారు. ఒకసారి వరస కలిపి మాట్లాడితే ఆత్మీయుడి కింద జమకట్టేస్తారు అనుకున్నాడు పాపారావు. "పరవాలేదు లెండి. ఇప్పటి దాకా ఎటువంటి తేడా చేయలేదు లెండి. ఇంకెంత లెద్దురూ, మరో రెండు నెలలు కష్టపడితే సరిపోతుంది. అయినా మీ ఆతిథ్యం కూడా మధ్య మధ్య రుచి చూపిస్తున్నారు కదా!" అన్నాడు.

కోమలికి తాను వచ్చినపని అయిపోయిందనిపించింది. కాని అతనితో ఇంకా మాట్లాడాలనిపిస్తోంది. పలకరిస్తే కష్టం, సుఖం మాట్లాడే మనిషే! తన భర్త రఘు కంటే వెయ్యి రెట్లు నయం అనుకుంది.

"నే వెళ్లొస్తానండి. ఏమైనా అవసరం ఉంటే మొహమాటపడకుండా అడగండి" అంది, అక్కణ్నుంచి బయల్దేరబోతూ.

"అన్నట్లు అడగడం మరిచిపోయాను. రఘురామ్‌గారు ఇంకా కాంపు నుండి తిరిగిరాలేదాండి?" అన్నాడు పాపారావు.

"సర్లెండి. ఆయన సంగతే చెప్పాలా? ఊళ్లో ఉన్నా పెళ్లం కష్టసుఖాలు పట్టించుకోరు" అంది.

పాపారావు ఆమెతో నవ్వుతూ "అదేవిటి ఒక్కసారి అలాగనేశారు? మీరిద్దరూ చిలకాగోరింకల్లా సరదాగా ఉంటారని నేను ఆనందిస్తుంటాను" అన్నాడు.

"వస్తానండి" అంది వెళ్తూ.

"మంచిది" అన్నాడు పాపారావు.

మంచం మీద దొర్లుతూందన్నమాటే గాని, కంటి మీద కునుకు రాలేదు. పాపారావు అందగాడే! చిన్న సంసారి కావడం చేత సరైన పోషణ లేక అలాగున్నాడు. లేకుంటే అతని అందం ఇంకా పెంపొందేదే. కమల అదృష్టవంతురాలే. కాని దానికి డబ్బు, ఆస్తి పిచ్చి, తనకు అన్నీ వున్నా దైహికమైన కోర్కెలు తీర్చే భర్త కాదు. అతడొక యంత్రం. అన్నీ టైముకి గుర్రానికి దాణాలా, నీళ్లలా అవసరాలు తీరుస్తాడు. అంతకు మించి పనికి రాడు. వయస్సుకు తగ్గ సుఖాన్ని అందించలేడు. అలా ఆలోచిస్తూండగానే ఆమెకు నిద్ర పట్టేసింది. నిద్రలో పీడకల గాబోలు, కెవ్వున కేక వేసింది.

పరిగెత్తుకుంటూ వచ్చి తలుపు తట్టాడు పాపారావు. లైటు వేసి ఆవులిస్తూ తలుపులు తెరిచింది. డబుల్ కాట్ మీద ఒక్కతే పడుకుంది గావును. పక్కనున్న సోఫా కమ్ బెడ్ మీద కూతురు వసంత నిద్రపోతోంది.

"ఏవిటలా కేక పెట్టారు?" అన్నాడు పాపారావు.

"ఎలా?" అంది, తనకేం గుర్తుకు రాక. మళ్లీ ఏదో గుర్తుకొచ్చి తల వాల్చేసుకుంది. అయినా ఆమెలో భయం పోయినట్టు లేదు. "నాకు భయమేస్తుందండీ! ప్లీజ్, కాస్త మా ఇంట్లో పడుకోగలరా?" అంది.


పాపారావు ముందు సంకోచించాడు. ఆమె మళ్లీ కలుగజేసుకుంటూ, "ప్లీజ్ మీ తలుపులకు తాళం వేసి రండి" అంది ఆర్ద్రంగా. తన కూతురి పక్కనే సోఫా కమ్ బెడ్ మీద పడుకుంది. పాపారావు తాళం వేసి తిరిగి రాగానే, డబుల్ కాట్ చూపిస్తూ "మీరక్కడ పడుకోండి" అంది.

ముందతడు జంకాడు. కాని గుండె దిటవు చేసుకుని పడుకున్నాడు. పాపారావుకు నిద్రపట్టడం లేదు.

# జ్ఞాపకాలు

వాడిపోనివీ, మనసును వీడిపోనివీ జ్ఞాపకాలు! మన బొందిలో ప్రాణమున్నంతవరకూ 'జ్ఞాపకాలు' మనల్ని తొలుస్తూనే ఉంటాయి. జ్ఞాపకాలు ముఖ్యంగా రెండు రకాలుగా అనుకోవచ్చు. తీపి జ్ఞాపకాలు, చేదు జ్ఞాపకాలు.. తీపి జ్ఞాపకాలు ఎవరికైనా సంతోషాన్ని కలిగిస్తాయి, శక్తినిస్తాయి. కొన్ని జ్ఞాపకాలు చైతన్యం చేస్తాయి. అయితే తీపి జ్ఞాపకాల, చేదు జ్ఞాపకాల వలయం జీవితం. ఎప్పుడూ తీపి జ్ఞాపకాలే మనకు రాకపోవచ్చు. కొన్ని చేదు జ్ఞాపకాలు జీవితాంతం వేధిస్తూనే ఉంటాయి. దుఃఖాన్ని కలిగించి గుండె బరువుతో క్రుంగిపోయేలా చేస్తాయి. ఎందుకీ పాడు బ్రతుకూఅనిపిస్తుంది. ఆ క్షణంలోనే మనం గుండె నిబ్బరం చేసుకోవాలి.

ఈ ప్రపంచంలో ప్రతివారికీ చేదు, తీపి జ్ఞాపకాల చరిత్ర ఉంటుంది. ఆ అనుభవాలతో, జ్ఞాపకాలతో, జీవితంలో ఏదో ఒక మార్పు వచ్చి తీరుతుంది. మార్పు మనిషిని ప్రభావితం చేస్తుంది. కనుక జ్ఞాపకాలు ఏవైనా మనకు తారసిల్లినవీ, మనం అనుభవించి తాదాత్మం చెందిన సంఘటనలూ, సందర్భాలూ, రకరకాల వ్యక్తులతో పరిచయాలూ, ఘర్షణలూ, ప్రేమ బంధాలూ... ఇలా ఒక్కటనేమిటి... ప్రతిచర్యా మన జీవిత చరిత్రలో భాగమై మనకు జ్ఞాపకాలుగా నిలుస్తాయి. కనుక జ్ఞాపకాలు అలనాటివీ కావచ్చు. నిన్నటివీ కావచ్చు. బాల్యానివి కావచ్చు. క్షణం క్రితానివి కావచ్చు. మనిషిని కట్టిపడేసేవి జ్ఞాపకాలు. కొందరైతే జ్ఞాపకాల మీదే జీవిస్తుంటారు. వర్తమానాన్ని గాలికి వదిలేసి జ్ఞాపకాల లోకంలో విహరించే ఆడ-మగ, పిల్లలు, పెద్దలు ఎందరెందరో ఉన్నారు.




పేదవాడు కోటీశ్వరుడై—దర్జాగా కార్లలో, ఎయికండిషన్ గదుల్లో తిరుగుతూ, ఒక్కసారి తన జీవితగ్రంథాన్ని వెనక్కి తిరగేస్తే జ్ఞాపకాలు బుసలుకొట్టి పైకి లేస్తాయి. తల్లీ, తండ్రీ చనిపోయి, నా అన్నవాళ్లు లేక బజార్లలో బతికి, చేయరాని పనులు చేసి, మానసికంగా, శారీరకంగా దెబ్బలెన్నో తిన్న తర్వాత, ఓ బ్రతుకు మార్గంపై నెమ్మదిగా చేరి, అష్టకష్టాల్ని, దుఃఖాల్ని అనుభవించి, అదృష్టమో, తన కృషో ఓ కోటీశ్వరుడిని చేస్తే, అప్పటిదాకా పడ్డవన్నీ జ్ఞాపకాలుగా నిలిచిపోతాయి. ఆ నాటి జ్ఞాపకాలు నేడు రుచించకపోవచ్చు. అవన్నీ తను జయించి వచ్చినవే. జీవితమంటే ఇది-అని నిర్మాణం చేసుకున్నప్పుడు ఆ జ్ఞాపకాల్ని ఎప్పుడూ మరిచిపోకూడదు. ఆ జ్ఞాపకాలు నేడు ఎదుటివారిని అర్థం చేసుకోవటానికీ, వారితో కలిసిమెలిసి తిరగటానికీ ఉపయోగపడతాయి.

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, స్వాతంత్ర్యం కోసం ఆ నాడు ప్రజలూ, నాయకులూ పడిన పాట్లు, త్యాగాలు, భావోద్వేగాలు, ఆనాటి పెద్దలు, దేశప్రేమికులు, జ్ఞాపకాలుగా చెప్పినప్పుడూ, ఆనాడు తీసిన ఛాయాచిత్రాలు కంటబడినప్పుడూ, ఆ జ్ఞాపకాలు మనల్ని ఉత్తేజపరుస్తాయి. అంత కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యం నేడు ఇలా అయిందని బాధ కలిగిస్తాయి.

బాల్యస్థితిలో పాకుతూ, నిలబడలేక తప్పటడుగులు వేస్తూ నేల మీద పడి, మళ్లీ లేస్తూ ఇలాంటి మన నడక జ్ఞాపకానికి వచ్చినప్పుడు, 'అమ్మ' జ్ఞాపకానికి వస్తుంది. నేల మీద పడిపోతున్నప్పుడు అమ్మ తటాలున వచ్చి, ఎత్తుకుని ముద్దాడిన జ్ఞాపకం ఎంత మధురంగా ఉంటుందో...! ఆ తల్లి ప్రేమ మన మనసు తెలికపరుస్తుంది. ఆ అమ్మ ఇప్పుడు లేదు. ఆమెతో అన్నపానాదుల విషయంలో పాలుపంచుకున్న సందర్భాలూ, జ్ఞాపకాలూ వర్ణించలేము. భోజనం చేయకపోతే ఆమె బుజ్జగించి, "తిను నాన్నా!" అని బతిమలాడ్డం, కోప్పడటం, చదువుతూ ఉంటే, "నువ్వు డాక్టర్ కావాలిరా!" అన్న మాటలు, నాన్న మందలింపులు— ఇలా ఎన్నెన్నో జ్ఞాపకాలు మనల్ని మధురానుభూతిలో ముంచి తేలుస్తాయి.

అయితే ఒంటరిగా ఉన్నప్పుడు, కొందరికి తోడునీడల్లా ఉండేవి ఈ జ్ఞాపకాలే. కొందరు తమకు తామే జ్ఞాపకాలని తవ్వుకోవడమే గాక, వాటిని తమ చుట్టూ వున్నవాళ్లతో పంచుకోవాలని తహతహలాడతారు. కొందరికి జరిగిన యాక్సిడెంట్ల జ్ఞాపకాలు. ఒకే ఆఫీసులో కలిసి పనిచేసినపుడు పంచుకున్న ఆదరాభిమానాల జ్ఞాపకాలు మాసిపోనివి. వార్ధక్యంలో జ్ఞాపకాల పుట్టలు మన మనసు నిండా ఉంటాయి. ఆ జ్ఞాపకాలే, శేషజీవితాన్ని నడిపిస్తాయి.

మొత్తానికి జ్ఞాపకాలు కూడా నేస్తాలే అనుకొని, మంచి జ్ఞాపకాలతో జీవితాన్ని సుఖమయం చేసుకోవాలి. చెడ్డ జ్ఞాపకాలకు పాతర వేసేయాలి. వద్దన్నావచ్చే మన జ్ఞాపకాలకు బ్రేకులు వేసే శక్తి కూడా మనకు లేదేమో. ఎప్పుడూ భగవంతుణ్ని జ్ఞాపకం చేసుకుంటే లభించే మనశ్శాంతి మరే జ్ఞాపకాలూ మనిషికి ఇవ్వలేవన్నది సత్యం

- తులసీరాం

---

కోమలి కూడా నిద్రపోతున్నట్లు లేదు. అటూ ఇటూ ఒత్తిగిల్లుతోంది. వేడివేడి నిట్టూర్పుల మధ్య ఉస్సూరుస్సూరంటూ ఉంది. సీలింగ్ ఫ్యాన్ రెక్కల మీద పడి బల్లి ఆమె గుండెల మీద పడింది. కెవ్వుమంటూ భయంతో వచ్చి పాపారావు మంచం దగ్గర నిలబడింది. ఆమె వెచ్చటి నిట్టూర్పులు అతనికి తాకుతున్నాయి.

చేయి పట్టిలాగే ప్రయత్నం చేశాడు. అంతలోనే కోమలి కుమార్తె వసంతకు, మెలకువ వచ్చినట్లుంది. "అమ్మా! అమ్మా!" అంటూ నిద్దట్లో పిలుస్తోంది.

కళ్లు నులుముకుని తనని చూస్తే కొంపలు అంటుకుంటాయని లేచి, పాపారావు రెండడుగులు ముందుకు వేశాడు. అంకుల్ ఇక్కడికెందుకొచ్చారని అడిగితే కథ అడ్డం తిరగడం అటుంచి, రఘు నన్ను అనుమానించడం. మొత్తానికి లేని పోని రంధి అని తలుపు తీసి గడప దాటేశాడు.

వసంత లేచి దాహం అన్నట్లు తల్లికి వేలితో సైగ చేసి అడిగింది. ఏదో అనుమానం వచ్చి తలుపు తీసి ఉందని, "మమ్మీ! ఎవరొచ్చారు?" అని అడిగింది.

వసంతకు మంచినీళ్లు అందించి, ముఖానికి పట్టిన చెమట చీర కొంగుతో తుడుచుకుంటూ, "అబ్బే! ఎవరూ రాలేదమ్మా! కళ్లు మూసుకు పడుకో" అంది కోమలి. తనే కూతురికి తల దాకా దుప్పటి కప్పి ఆమె పక్కనే కూచుని జోకొడుతూ పడుకుంది.

'అమ్మో, నేను గనుక ఆ క్షణికావేశానికి లోనయ్యుంటే చరిత్రహీనురాలినయ్యేదా'న్నని భయపడింది.

వసంత నిద్రపోయింది. కోమలికి ఆ రాత్రి నిద్ర లేని రాత్రే అయ్యింది. భర్త తనని ఒంటరిగా వదిలినందువల్ల ఈ తప్పు జరిగే అవకాశం ఏర్పడింది. 'దైవికంగా నా బిడ్డ నన్ను కాపాడింది' అనుకుంది. ●